క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ ఉండదని ఇల్లంతకుంట సెస్ కార్యాలయ ఏఈ నగేశ్‌కుమార్ తెలిపారు. సబ్ స్టేషన్‌లో అంతర్గత మరమ్మతులున్నందున దాని పరిధిలోని 33 కేవీ సబ్ స్టేషన్‌లైన ఇల్లంతకుంట, సోమవారంపేట, అనంతగిరి, పెద్ద లింగాపురం, చీర్లవంచ, రామచంద్రపూర్, రహీంఖాన్‌పేట, కందికట్కూర్ కింద ఉన్న అన్ని గ్రామాల్లో అంతరాయముంటుందన్నారు.

7 నుంచి సదరం శిబిరం

సిరిసిల్లకల్చరల్: అంగ వైకల్య నిర్ధారణ పరీక్షల శిబిరం(సదరం) ఈనెల 7 నుంచి ప్రారంభమవుతుందని ప్రభుత్వ ఆస్పత్రి పర్యవేక్షకుడు లక్ష్మీనారాయణ ప్రకటనలో తెలిపారు. ఈనెల 7, 9, 22, 24, 29 తేదీల్లో వరుసగా ఆర్థోపెడిక్, కంటిచూపు, ఆర్థో, వినికిడి, మానసిక వైకల్యాలను నిర్ధారిస్తారని వివరించారు. మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకుని సంబంధిత మెడికల్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్‌తో ఆయా తేదీల్లో హాజరు కావాలని సూచించారు.

కేటీఆర్‌కు ఆహ్వానం



కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక ఇస్తున్న అడవిపదిర గ్రామస్తులు

వీర్నపల్లి: అడవిపదిర గ్రామంలో ఈనెల 5న డాక్టర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు హైదరాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం అడవిపదిర గ్రామస్తులు ఆహ్వాన పత్రిక అందజేశారు. రాజన్నసిరిసిల్ల బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కొండూరి రవీందర్‌రావు ఆధ్వర్యంలో అందించారు. మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, ఎడ్ల లక్ష్మిరాజం, తిప్పావరం భాస్కర్, భాస్కర్ ఉన్నారు.

కేకే మహేందర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో పార్లమెంట్ కోకన్వీనర్ కనిమేని చక్రధర్‌రెడ్డి, రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు గూడ విజయ్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఇద్దరిపై కేసు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని మానేరువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. మండలంలోని సింగారం గ్రామ శివారులో శుక్రవారం రాత్రి పెట్రోలింగ్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేశారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నారని గుర్తించి ట్రాక్టర్‌ను ఠాణాకు తరలించారు. ట్రాక్టర్ ఓనర్ అల్లెపు కృష్ణయ్య, డ్రైవర్ ఆలకుంట రవిలపై కేసు నమోదు చేశారు.

సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

ఎల్లారెడ్డిపేట: సిరిసిల్లకు చెందిన నాగుల శ్రీనివాస్ గత మంగళవారం సోషల్ మీడియాలో ఒక వర్గాన్ని దూషిస్తూ పోస్టు పెట్టారని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ వర్గం నాయకులు మాట్లాడుతూ తమ మనోభావాలు దెబ్బతీసేలా సోషల్‌మీడియాలో పోస్టు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని కోరారు. షాదుల్లా, లాల్ మహమ్మద్, అయూబ్, ఇర్ఫాన్, అహ్మద్, సాహెబ్, పున్ను, గౌస్, మహబూబ్, సయ్యద్ షరీఫ్, షకీల్ ఉన్నారు.

తంగళ్లపల్లి: భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ టౌన్ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌పై శుక్రవారం తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్లో తంగళ్లపల్లి ముస్లిం కమిటీ నాయకులు ఫిర్యాదు చేశారు. మండల అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ మాట్లాడుతూ.. నాగుల శ్రీనివాస్ తన వాట్సాప్ గ్రూప్‌లో ముస్లిం మతం, మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మదీనా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఖాసీమ్, ఎండీ హైదర్, ఎండీ గౌసుద్దీన్, మౌలానా షేక్ అక్రం రాజా తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించారు

ఎల్లారెడ్డిపేట: రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించిందని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు రుణమాఫీ పూర్తి చేయలేదని, రైతు భరోసా ఇవ్వడం లేదని, రైతుబీమా అమలు చేయడం లేదన్నారు. చీటి లక్ష్మణ్‌రావు, వరుస కృష్ణహరి, గుండారపు కృష్ణారెడ్డి, అందె సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లటౌన్: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ నాయకులు



వేములవాడ: ప్రభుత్వ బాలికల హైస్కూల్ టీచర్లను సన్మానిస్తున్న మై వేములవాడ ట్రస్టు ప్రతినిధులు



సిరిసిల్లకల్చరల్: అల్పాహార వితరణ కార్యక్రమం ప్రారంభిస్తున్న డీఐఈవో శ్రీనివాస్

సావిత్రిబాయి పూలేకు నివాళి

ప్రపంచంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా సేవలందించిన సావిత్రిబాయి పూలే జీవితం మహిళా లోకానికి ఆదర్శనీయమని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం జిల్లాలో ఆమె జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు



వేములవాడరూరల్: వట్టెంల జెడ్పీ హెచ్ఎస్‌లో టీచర్‌ను సత్కరిస్తున్న విద్యార్థులు



ఇల్లంతకుంట: గాలిపెల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



వీర్నపల్లి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ రాకేశ్ తదితరులు



ముస్తాబాద్‌లో నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, నేతలు



తంగళ్లపల్లిలో..



బోయినపల్లి: నివాళి అర్పిస్తున్న నాయకులు



కోనరావుపేట: ధర్మారంలో నిర్వహిస్తున్న యూత్ సభ్యులు

మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- వేములవాడ బీసీ సంక్షేమ హాస్టల్ తనిఖీ

వేములవాడఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని విద్యార్థులను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆరా తీశారు. వేములవాడలోని బీసీ సంక్షేమ హాస్టల్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల గదులు, ఆవరణ పరిసరాలు, స్టోర్‌రూం, కిచెన్‌ను పరిశీలించారు. డిప్లొమా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి పలు సలహాలు ఇచ్చారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

కోనరావుపేట: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఇంగ్లిష్ ఒలంపియాడ్ మండలస్థాయి టాలెంట్ టెస్ట్‌లో కనగర్తి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయుడు వినోద్‌కుమార్ తెలిపారు. పి.శరణ్య, వి.రుచిత ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎంఈవో మురళీనాయక్, ప్రధానోపాధ్యాయులు వినోద్‌కుమార్, ఆడెపు రాజేశం ప్రశంసాపత్రాన్ని అందించారు. ఉపాధ్యాయులు అభినందించారు.

ఇల్లంతకుంట: మండల వనరుల కేంద్రంలో శుక్రవారం మండల ఆంగ్ల ఉపాధ్యాయ సంఘం విద్యార్థులకు ఇంగ్లిష్ ఒలంపియాడ్, ఎలోకేషన్లపై టెస్ట్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఇల్లంతకుంట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, ఉపాధ్యాయులు ఐరెడ్డి ప్రదీప్‌రెడ్డి, టి.నరేందర్‌రెడ్డి, ఆర్.రమణారెడ్డి, పద్మలత, రిటైర్డ్ ఉపాధ్యాయులు టి.మోహన్‌రెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, కె.స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి ప్రశంసాపత్రం అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

వీర్నపల్లి: వీర్నపల్లి ఉన్నత పాఠశాలలో మండలస్థాయిలో ఇంగ్లిష్ ఒలంపియాడ్ ప్రతిభ పరీక్షలో గర్జనపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికయినట్లు ఎల్టా మండల కన్వీనర్ కనకరాజు శుక్రవారం తెలిపారు.

ఎల్లారెడ్డిపేట: చేయూత మిత్ర ఫౌండేషన్, ఎల్టా ఎల్లారెడ్డిపేట శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంగ్లిష్ ఒలంపియాడ్ నిర్వహించారు. సాయి సహస్ర, అయేషా సిద్దిఖీ, సిరిచందన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు.

ఆర్థిక సాయం

ఇల్లంతకుంట: పెద్ద లింగాపురం గ్రామానికి చెందిన కీర్తి రాజు కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరగా.. వైద్య చికిత్స కోసం శుక్రవారం గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు రూ.50,000 ఆర్థిక సాయం చేశారు. ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు ఎలవేణి రమేశ్, సభ్యులు రేగుల భిక్షపతి, కీర్తి చిన్న మల్లయ్య, కొమ్ముల ఎల్లయ్య, కీర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: మల్యాల గ్రామానికి చెందిన సంటి సాత్విక్ అనే బాలుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా.. వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం గ్రామస్తులు రూ.29,600 అందజేశారు.

ఎల్లారెడ్డిపేట: లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట శాఖ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించడానికి రూ.10వేలు అందించింది. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వాసరవేని పర్శరాములుకు నగదు అందించారు. వీఎస్‌రావు, ప్రవీణ్, నవీన్, భాస్కర్‌రెడ్డి, లింగారెడ్డి, రాంచంద్రం, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, ముత్యంరెడ్డి, సాంబశివరావు, రవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న ముదిరాజ్ సంఘ సభ్యులు

ఆస్పత్రి లేక అవస్థలు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

బోయినపల్లి: మండల కేంద్రంలో 50 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని సీపీఎం మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కాలె నారాయణరెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందించారు. మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ మాట్లాడుతూ.. మండలంలోని 23 గ్రామాల ప్రజలు సరైన ఆసుత్రి లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. నాయకులు సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఆవుల రాములు, కడుదుల రవి, సింగిరెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ డైరెక్టర్‌కు సన్మానం

చందుర్తి: మర్రిగడ్డ గ్రామానికి చెందిన రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధును చిత్రకారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు వెంగళ గణేశ్వర్, చిత్ర కళాకారులు గడ్డం కళాసాగర్, సర్దార్ వెంకన్న, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈవోను కలిసిన అధికారులు

తంగళ్లపల్లి: వివిధ శాఖల అధికారులు శుక్రవారం జెడ్పీ సీఈవో వినోద్, డిప్యూటీ సీఈవో గీతలను మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అభినందన

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు చుక్క రాజశేఖర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. శాలువాతో సన్మానించి ఆశీర్వదించినట్లు రాజశేఖర్ తెలిపారు.

ఉర్సు ఉత్సవాలకు ముస్తాబు

గంభీరావుపేట: ముస్తఫానగర్ హజరత్ మీరా శేఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 11, 12ల్లో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దర్గా పూజారి అబ్దుల్ రహీం తెలిపారు.

రేపు శత రుద్రాభిషేకం

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన భీమేశ్వరస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి వేములవాడ బ్రహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో ఈనెల 5న సహస్ర మన్యుసూక్త సహిత శత రుద్రాభిషేకం, హవనం కార్యక్రమాలు లోక కల్యాణార్థం నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సంఘం నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చేనులోనే తెల్ల బంగారం

వేములవాడరూరల్: తెల్ల బంగారంపై కోటి ఆశలు పెట్టుకుంటే ఈ సంవత్సరం ఆశించిన లాభాలు రాలేదని రైతన్నలంటున్నారు. పత్తి విత్తనాలు నాటిన నుంచి చేతికొచ్చే వరకు అకాల వర్షాలతో ఈ సంవత్సరం పత్తి రైతుకు కష్టాలు తప్పలేదు. వచ్చిన కొద్దిపాటి దిగుబడి కూడా చేతికొచ్చే సమయంలో వర్షాలు రావడంతో పత్తి రంగు మారింది. దీనిని ఆసరాగా చేసుకున్న పత్తి వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలు తగ్గించి పత్తి కొనుగోలు చేశారు. ఇళ్లలో స్థలాల్లేక వచ్చిన కొద్దిపాటి పత్తిని తప్పని పరిస్థితుల్లో దళారులకివ్వక తప్పలేదు. ఇలా ఈ సంవత్సరం కష్టాలు పడిన రైతన్నలకు చివరి సమయంలో వచ్చిన పత్తి ఏరేందుకు కూడా కూలీలు దొరకక ఉన్న కొద్దిపాటి పంటను చేనులోకి వదిలేశారు. వరి నాట్లు మొదలవడం, కూలీలు దొరకక, చేసేదేమీ లేక చేనులోనే తెల్ల బంగారాన్ని చూస్తూ రైతన్న గుండె బాదుకుంటున్నాడు.





కోనరావుపేట: మరిమడ్లలో పారిశుధ్య లోపం నెలకొంది. రోడ్లపై మురుగు నీరు పారుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపట్టాలి.

– పుల్కం మల్లేశం, మరిమడ్ల

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
విజయ్, పంచాయతీ కార్యదర్శి, సెల్ నంబర్: 9390903671

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

కంటి వైద్యశిబిరం



వైద్యశిబిరం ప్రారంభిస్తున్న నాయకులు

ముస్తాబాద్: కొండాపూర్‌లో కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత కంటి వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. స్థానిక రెడ్డి సంఘం భవనంలో నిర్వహించిన కంటి వైద్యశిబిరాన్ని లయన్స్ క్లబ్ చైర్మన్, కొండాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎడబోయిన రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. 15 మందికి కంటి ఆపరేషన్లు అవసరమున్నట్లు గుర్తించామని, వీరికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేస్తారని అన్నారు. ఎంపీడీవో బీరయ్య, మాజీ సర్పంచ్ యారాటి లక్ష్మి, సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మన్ దేవిరెడ్డి, కరుణాకర్, బాషా, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో శుక్రవారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	03	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	10	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	04	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	15	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	19	448
పార్వతీపురం స్పెషల్	15	672
పార్వతీపురం సాధారణ	16	336

- వేములవాడ

క్యాలెండర్ ఆవిష్కరణ

ముస్తాబాద్: డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ముస్తాబాద్ శాఖ ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రంలో శుక్రవారం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎంఈవో రాజిరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు ఆడెపు గణేశ్, గడ్డం లక్ష్మారెడ్డి, ఉమాశంకర్, లక్ష్మణ్, రఘుపతి, ప్రభాకర్, రవీందర్, మల్లారెడ్డి, యాదగిరి, ప్రభాకర్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: డీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాచర్లగొల్లపల్లి స్కూల్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. మండలాధ్యక్షుడు బత్తూరి సంపత్, హెచ్ఎం మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనిల్, కార్యవర్గ సభ్యులు రాజేందర్, ఇబ్రహీం, ఈసరి అశోక్, టీచర్లు సంతోష్, దేవయ్య, రవికుమార్, మంజుల, పద్మ పాల్గొన్నారు.

కంది పంటతో కాసులు కురుస్తాయి

తంగళ్లపల్లి: కంది పంట వేసి రైతన్నలు మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా లాభాలు పొందొచ్చని బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల విద్యార్థులు శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. కార్యనిర్వహణ అధికారిగా అసోసియేట్ డీన్ డా.జి.శ్రీదేవి, మేనేజింగ్ డైరెక్టర్ అగ్రానమి ప్రొఫెసర్ డా.కె.పి.వాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డైరెక్టర్ డా.టి.అరుణ్‌బాబు, వ్యవసాయ విద్యార్థులు వెంకటేశ్, విక్రమ్, నవ్య, స్రవంతి, కోమలి, సదఫీ ఫర్హీన్ పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌లో పరికరం బిగింపు



వేములవాడ: మండల పరిషత్ ఆవరణలోని ఓపెన్ జిమ్‌లో ఓ పరికరం విరిగిపోయి మూలన పడింది. ఈనెల 2న సాక్షి ప్రచురించింది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తమ సిబ్బందిని ఆదేశించి పరికరం బిగింపజేశారు.

సాక్షి స్పందన

నిబంధనలతో ముందుకెళ్లాలి

సిరిసిల్ల: గ్రామైఖ్య, మండల సమాఖ్యలు బైలా నిబంధనలు పాటించాలని డీఆర్‌డీవో శేషాద్రి కోరారు. సిరిసిల్లలోని శ్రీరాజరాజేశ్వర జిల్లా సమాఖ్యలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఆర్‌డీవో మాట్లాడుతూ గ్రామైఖ్య సంఘాలు, మండల సమాఖ్యలు బైలా నిబంధనలపై అవగాహనతో ముందుకెళ్లాలని సూచించారు. ఏపీడీ గొట్టె శ్రీనివాస్, డీపీఎం పద్మయ్య మాట్లాడుతూ నిబంధనలు వివరించారు. ఎల్‌డీఎం మల్లికార్జున్, జిల్లాలోని 12 మండలాల 411 వీవోలకు సంబంధించిన సీసీలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు సరిత, కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

బీసీ యువజన కార్యవర్గం

ముస్తాబాద్: జాతీయ బీసీ యువజన సంఘం ముస్తాబాద్ మండల కమిటీ ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవమయ్యాయి. అధ్యక్షుడిగా శీల ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా మెరుగు నవీన్, ప్రధాన కార్యదర్శిగా కోల అక్షయ్‌కుమార్, కార్యదర్శిగా బండిపల్లి నవీన్, కోశాధికారిగా ఊరడి ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా మేకల లింగం, గౌరవ అధ్యక్షుడిగా రంజానీ నరేశ్ ఎన్నికయ్యారు.

పరామర్శ

ఇల్లంతకుంట: తిప్పాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొల్లవేణి రమేశ్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం పరామర్శించారు. రమేశ్ తల్లి అనారోగ్యంతో శుక్రవారం మరణించగా.. ఇల్లంతకుంట సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు కెవిన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్ తదితరులు ఓదార్చారు.

వేములవాడరూరల్: హనుమాజీపేటకు చెందిన సెస్ లైన్‌మెన్ అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం అశోక్ కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్రపు రాములు, బండారి బాల్‌రెడ్డి, రేసు శంకర్, మైనార్టీ అధ్యక్షుడు నవాబ్, మిరియాల చంద్, పుల్లయ్యగారి తిరుపతిగౌడ్, ఇలియాస్ పరిశీలించారు.